epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 31 | ఆదివారం, 28 డిసెంబర్ 2025

# జీవో 252ను సవరించాలి

- చిన్నపత్రికలపై జరుగుతున్న కుట్రను అరికట్టాలి
- డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి
- అడిషనల్ కలెక్టర్‌కు టీఎస్‌జేయూ నేతల వినతి

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎం.ఎస్. నెం. 252 (G.O.Ms.No.252) లోని లోపాలను సవరించాలని, గ్రామీణ జర్నలిస్టులకు మరియు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, డెస్క్జర్నలిస్టులకు మీడియా కార్డుల పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ డిమాండ్చేసింది. ఈ మేరకు యూనియన్జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ఆధ్వర్యంలో శనివారం జనగామ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ను కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెం. 252ను సవరించాలని కోరారు. దశాబ్దాలుగా వృత్తినే నమ్ముకుని బతుకుతున్న గ్రామీణ విలేకరులు, చిన్న పత్రికల ప్రతినిధుల పొట్టకొట్టేలా ఉన్న ఈ జీవోలోని నిబంధనలను ఎత్తివేయాలన్నారు. డెస్క్జర్నలిస్టులు, వర్కింగ్జర్నలిస్టులకు వేర్వేరు కార్డులంటూ విభజించు పాలించు విధానాన్ని మానుకోవాలన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలో టీఎస్జేయూకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఈ విషయాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషాతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్కుమార్, గౌరవ అధ్యక్షుడు మాదంశెట్టి శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి తుంగ కౌశిక్, కార్యవర్గసభ్యుడు అఫ్రోజ్ పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్

2వ పేజీ

- వరంగల్ కమిషనరేట్ పరిధిలో స్వల్పంగా పెరిగిన కేసులు
- వార్షిక నివేదిక-2025 విడుదల చేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్
- 2024లో 14,412 కేసులు నమోదు
- 2025లో 14,456 కేసులు..
- గత ఏడాదితో పోల్చితే 0.53 శాతం పెరుగుదల



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు–సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నేరాలు నియంత్రణలో ఉన్నాయని సీపీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో నిర్వహించిన వార్షిక నివేదిక–2025 సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే మొత్తం నేరాలు 0.53 శాతం స్వల్పంగా పెరిగాయని, 2024లో 14,412 కేసులు నమోదవగా 2025లో 14,456 కేసులు నమోదయ్యాయని చెప్పారు.






# నేరాల నియంత్రణపై పోలీసు శాఖ స్పెషల్ ఫోకస్

- వరంగల్ కమిషనరేట్ పరిధిలో స్వల్పంగా పెరిగిన కేసులు
- వార్షిక నివేదిక-2025 విడుదల చేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్
- 2024లో 14,412 కేసులు నమోదు
- 2025లో 14,456 కేసులు..
- గత ఏడాదితో పోల్చితే 0.53 శాతం పెరుగుదల





**హనుమకొండ, మన చౌరాస్తా :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు-సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నేరాలు నియంత్రణలో ఉన్నాయని సీపీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో నిర్వహించిన వార్షిక నివేదిక-2025 సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే మొత్తం నేరాలు 0.53 శాతం స్వల్పంగా పెరిగాయని, 2024లో 14,412 కేసులు నమోదవగా 2025లో 14,456 కేసులు నమోదయ్యాయని చెప్పారు. నమోదైన నేరాల్లో హత్యచేసి దోపిడీ 4, దారిదోపిడీ 3, దోపిడీలు 16, దొంగతనాలు 355 కేసులు ఉన్నాయి. హత్యలు 36 కాగా, మానభంగానికి సంబంధించిన కేసులు 145 నుంచి 132కి తగ్గాయి. వరకట్న మరణాలు, గృహ హింస కేసులు తగ్గుముఖం పట్టగా, పోక్సో కేసులు 364 నుంచి 405కి పెరిగాయి. మహిళలపై నేరాలు గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని సీపీ తెలిపారు. 2024లో 1,504 కేసులు నమోదవగా, 2025లో 1,453 కేసులకే పరిమితమయ్యాయి. మొత్తంగా మహిళలపై నేరాలు 3.6 శాతం తగ్గుదల చూపాయని వెల్లడించారు.

## మత్తు పదార్థాలపై కఠిన చర్యలు

ఈ ఏడాది 195 మత్తు పదార్థాల కేసుల్లో 482 మందిని అరెస్టు చేసి రూ.8.62 కోట్ల విలువైన మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో 1,700 కిలోల గంజాయి ఉంది. చోరీలపై దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్‌లకు సంబంధించి 33 కేసుల్లో 52 మందిని అరెస్టు చేశారు. సీసీఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో రూ.79 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేసింది.

## ట్రాఫిక్, సైబర్ కేసులు.. శిక్షలు

ట్రాఫిక్ కేసుల్లో 1,424 ప్రమాదాల్లో 430 మంది మృతి చెందగా, 1,446 మంది తీవ్రంగా గాయపడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ 34,282 కేసుల్లో 887 మందికి జైలు శిక్షలు విధించబడ్డాయి. సైబర్ క్రైమ్‌కు సంబంధించి 630 కేసులు నమోదయ్యాయి. మొత్తం 6,040 కేసులు పరిష్కారమవగా, 2,573 మందికి శిక్షలు ఖరారయ్యాయి. వీటిలో 16 మందికి జీవిత ఖైదు, ముగ్గురికి 20 ఏళ్ల జైలు శిక్షలు విధించారు. గత ఏడాదితో పోలిస్తే నేరస్తులకు శిక్షలు 3 శాతం పెరిగాయని తెలిపారు. ప్రధాన నేరాల నియంత్రణలో టాస్క్‌ఫోర్స్ పనితీరు ప్రశంసనీయం అని, 418 కేసుల్లో 978 మందిని అరెస్టు చేసి సుమారు రూ.14.80 కోట్ల విలువైన సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సీపీ వెల్లడించారు.రాబోయే నూతన సంవత్సరంలో ప్రజల సహకారంతో సమన్వయ చర్యలు మరింత బలోపేతం చేస్తామని, శాంతిభద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీలు రాజమహేంద్ర నాయక్, కవిత, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

# మల్లన్న మాల ముహూర్తం ఖరారు



**కొమురవెల్లి, మన చౌరస్తా :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి మాల 11 రోజులు దీక్ష వేసే స్వాములు జనవరి 1వ తేది గురువారం తెల్లవారుజామున 5గంటలకు మాల వేయడానికి మల్లికార్జున మాలాధారణ గురు స్వాములు ముహూర్తం ఖరారు చేశారు. మల్లన్న మాలను జనవరి 15 తేదిన మల్లన్న స్వాములు మాల విరమణ చేయడం జరుగుతుంది. ఈ మాలధారణ అత్యంత నియమ నిష్ఠలతో స్వామివారిపై భక్తి ఉన్న వారు ఎవరైనా వేయవచ్చని తెలిపారు.



# భాను చందర్ మృతి బాధాకరం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో యువత నూతన ఉత్తేజంతో రాజకీయాలను మార్చి ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వచ్చి రానున్న తరాలకు ఆదర్శంగా ఉండాలని దృఢ సంకల్పంతో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి ప్రజల ఆదరణతో గెలిచిన భానుచందర్ ఇలా అర్ధాంతరంగా తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరం అని సీపీఎం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాడూరీ రవీందర్ అన్నారు. గ్రామంలో అంబేద్కర్ గారి ఆశయ సాధనలో పని చేయాలని యువతకు ప్రజలకు ఎన్నో చెప్పాడని గుర్తు చేశారు. భానుచందర్ ఆలోచన విధానాలను కొనసాగే విధంగా వారి కుటుంబంతో ప్రజలు ఉండాలని రవీందర్ కోరారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం తెలిపారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారీ, వుల్లంపల్లి సాయిలు, కానూగుల రాజు, సున్నం యాదగిరి, చంద్రయ్య, మాజీ సర్పంచ్ దండు నరసింహులు, ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్, ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కర్రల రాకేష్, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

# లయన్ కన్నాకు జీవన సాఫల్య పురస్కారం

**జనగామ, మన చౌరాస్తా :**




లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు ప్రతిష్టాత్మకమైన జీవన సాఫల్య పురస్కారం అందుకోనున్నారు. డిసెంబర్ 28 ఆదివారం సాయంత్రం న్యూ శాయంపేట లయన్స్ భవన్ లో 2024-25 సంవత్సరపు అవార్డుల ప్రదానోత్సవంలో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ కుందూరు వెంకటరెడ్డి అవార్డు ప్రదానం చేస్తారని 2024-25 జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ సయ్యద్ హబీబ్ తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో విశేష రీతిలో పని చేసిన క్లబ్ లు, క్లబ్ ల సారథులు, నాయకులకు అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం జీవన సాఫల్య పురస్కారం అందుకుంటున్న కన్న పరశురాములు 1985 లో లయన్స్ వసుదైక కుటుంబం లో చేరిన నాటి నుండి అంచలంచెలుగా పురోగమిస్తు 2022-23 సంవత్సరంలో జిల్లా గవర్నర్ గా పని చేసిన కాలంలో 64 క్లబ్ లకు, 8 మంది రీజియన్ చైర్మన్ లు, 24 మంది జోన్ చైర్మన్ లతో పాటు మరో ఐదుగురికి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎక్సెలెన్స్ అవార్డు లు రావడం విశేషం. నాలుగు దశాబ్దాలుగా లయన్స్ క్లబ్ వేదికగా అంధత్వం నిర్మూలన కోసం నేత్ర పరీక్షా శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహించడంలో, రక్త దానాల సేకరణ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రధాన భూమిక పోషించారు. సంస్థ విస్తరణలో కూడా విశేషంగా కృషి చేసి నూతన క్లబ్ లను నెలకొల్పడంలో ముందున్నారు. వీరు స్థాపించిన క్లబ్ ల నుంచి అనేకమంది లయన్స్ నాయకులుగా రాణించారు. వృత్తి రీత్యా జర్నలిస్ట్ గా బాధ్యతలు నిర్వహిస్తు, ప్రవృత్తిగా లయన్స్ సేవా సామ్రాజ్యంలో రాణించిన లయన్ కన్న పరశురాములు కు ఈ సంవత్సరం జీవన సాఫల్య పురస్కారం లభించడం పట్ల ఆయన వృత్తి, ప్రవృత్తి సహచరులు, ఆయన హోం క్లబ్ జనగామ ఆబాద్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమం

**ధూల్మిట్ట, మన చౌరాస్తా :** హనుమ తండా పంచాయతీ సర్పంచ్ బాదావత్ లలిత శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామంలోని మహారాజు తండా, పంతులు తండా, హనుమతండ లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను డోజర్ ద్వారా తొలగించారు.



## మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో అంబాల రాములు, మంద శ్రీధర్ గౌడ్, అంగిడి చంద్రబాబు, పల్లపు కుమార్ స్వామి, మాడుగుల మొగిలి, బొల్లంపల్లి జోసెఫ్, మిట్టపల్లి జనార్ధన్, అంబాల పెద్దబాబు, గట్టు వీరయ్య, అంబాల చిన్నబాబు, అంబాల వెంకటయ్య, కవంపల్లి నరసయ్య, అందేశ ఆనందం, అంబాల రాధాతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కొత్తగా చేరిన నాయకులు తెలిపారు.



# మేడారం మహా జాతరకు విస్తృతంగా ఏర్పాట్లు

**ములుగు, మన చౌరాస్తా :** చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో ఈసారి మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహా జాతరను నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 200 ఏళ్ల పాటు చెక్కు చెదరకుండా నిలిచేలా గద్దెల శాశ్వత పునర్నిర్మాణం చేపట్టింది. మేడారం అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. మొత్తం రూ.251 కోట్లతో మేడారం సమగ్రాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గద్దెల విస్తరణకే రూ.101 కోట్లు కేటాయించారు. 4 వేల టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణ నిర్మాణం చేస్తున్నారు. 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7 వేలకి పైగా శిల్పాలు చెక్కుతున్నారు. 930 ఏళ్ల కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా శిల్ప రూపకల్పన చేశారు. 46 స్తంభాలతో 271 చ.మీ విస్తీర్ణంలో ప్రాకారం నిర్మిస్తున్నారు. 8 స్తంభాలతో వృత్తాకార గద్దె నిర్మాణం జరుగుతోంది. 40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు ఏర్పాటుచేస్తున్నారు. 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలను తీర్చిదిద్దుతున్నారు. 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం వెలుస్తోంది. ఉన్న చెట్లను తొలగించకుండా అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. బండారి, మర్రి, వెదురు, వేప, ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు, 140 రకాల ఆయుర్వేద మొక్కల నాటనున్నారు. పూజారుల సంఘం ఆమోదంతోనే అన్ని పనులు చేస్తున్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీ లేదని తేల్చిచెప్పారు. రోజువారీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు మహా జాతర జరగనుంది. కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## సుందరగిరిలో నేటి నుంచి ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం



**చిగురుమామిడి, మన చౌరాస్తా :** సుందరగిరి గ్రామంలో హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం శనివారం ప్రారంభమవుతోంది. ఈ నెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా శిబిర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శిబిరం సందర్భంగా వారమంతా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. తొలిరోజు ప్రారంభ వేడుకల అనంతరం పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండో రోజు 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తారు. డిసెంబర్ 29న సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించనుండగా, 31న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, స్మైల్ డెంటల్ ఆసుపత్రుల సహకారంతో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 30న సుందరగిరిలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా విధుల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటారు. జనవరి 1న ప్లాస్టిక్ రహిత సమాజం, ఘన వ్యర్థాల నిర్వహణపై సాహస్ సీజీఐ స్వచ్ఛంద సంస్థతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు గ్రామంలో సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టనున్నారు. జనవరి 2న జరిగే ముగింపు వేడుకలతో శిబిరం ముగియనుంది. 'నేను కాదు.. నువ్వు' (Not Me But You) అనే నినాదంతో నిర్వహించే ఈ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి గ్రామస్తులను కోరారు.




## ముల్కనూర్‌లో నట్టల నివారణ మందుల పంపిణీ

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ప్రాంతీయ పశు వైద్యశాల ఆధ్వర్యంలో గ్రామంలోని గొర్రెలు, మేకలకు ప్రభుత్వం చేత ఉచితంగా సరఫరా చేసిన నట్టల నివారణ మందులను త్రాగించడం, రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామంలో ఉన్న అన్ని గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా నట్టల మందును త్రాగించాలని సూచించారు. కార్యక్రమంలో ముల్కనూర్ ప్రాంతీయ పశు వైద్యశాల సిబ్బంది డాక్టర్ వి. రఘుబాబు (అసిస్టెంట్ డైరెక్టర్), వెటర్నరీ అసిస్టెంట్ సన్నపు నాగలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు. ముల్కనూర్ గ్రామంలో మొత్తం 2,100 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు అందించారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

**వరంగల్, మన చౌరాస్తా :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు వేతనాలు అందక ఆందోళన బాట పట్టారు. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన పెండింగ్ వేతనాలను 2026 జనవరి 5 లోపు ఎన్‌హెచ్ఎం ఫోర్త్ క్లాస్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు లేక కుటుంబ పోషణ భారమై ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఈ మేరకు మీడియా ద్వారా ప్రభుత్వానికి ప్రకటన విడుదల చేశారు.



# దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంచాలి

- **ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ**
- **శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**



**వరంగల్, మన చౌరాస్తా** : వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని రాష్ట్ర దేవాదాయ-అటవీ-పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దివ్యాంగుల ఆత్మస్థైర్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి తెలిపారు. మంత్రి ప్రసంగిస్తూ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సేవలు అభినందనీయమని అన్నారు. గత 12 సంవత్సరాలుగా విద్య, వైద్యం, ఉపాధి, విపత్తు సహాయంతో పాటు వేలాది దివ్యాంగులకు తక్కువ బరువు, నాణ్యమైన కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి బుధవారం అవసరార్థులను హైదరాబాద్‌లోని మహావీర్ సంస్థకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.

**సుమారు 150 మందికి కృత్రిమ అవయవాలు**

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్‌లో రెండు రోజుల పాటు శిబిరం నిర్వహించడం హర్షణీయమన్నారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సీనియర్ ఐఏఎస్ నరహరి మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా సుమారు 150 మందికి కృత్రిమ అవయవాలు అందిస్తున్నామని, ప్రతి 3-4 సంవత్సరాలకు పరికరాలు మార్చాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు ఆడెపు స్వప్న, బసవరాజు కుమారస్వామి, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్‌బాబు, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బుకింగ్ యాప్‌లో జిల్లా ముందంజ

## అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్

**పాలకుర్తి వాణి, జనగామ:** యూరియా బుకింగ్ యాప్ తో రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షోలం, జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని ఇతర వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జనగామ, లింగాల ఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దన్నారు. రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.

**రైతులకు ప్రయోజనాలు**

* పీపిబి (PPB) నంబర్ మరియు పంట వివరాలతో సులభంగా బుకింగ్
* అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపించడం
* సమీపంలోని అధికారిక విక్రయ కేంద్రం ఎంపిక అవకాశం
* ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గింపు
* అక్రమాలు, ద్వంద్వ విక్రయాలకు అడ్డుకట్ట
* రైతుల సమయం మరియు ఖర్చు ఆదా.

# బీఆర్ఎస్ తడాకా చూపిస్తాం..

- **మాజీ మంత్రి దయాకర్ రావు**



**తొర్రూరు, మన చౌరాస్తా** : ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వాన్ని ఎండగడుతూ కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ విశ్వరూపం చూపిస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. ఆర్ జి డెవలపర్స్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను శనివారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి దయాకర్ రావు ఆవిష్కరించారు. ఆర్జి డెవలపర్స్ అధినేత పేర్ల జంపన్నతో కలిసి దయాకర్ రావు మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా తీర్పు నిచ్చారని, రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకుంటామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో ప్రజలను మోసగించిందని,కొత్త ఏడాదిలో వారి వైఫల్యాలను పూర్తిగా ఎండగడతామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని, మతి భ్రమించి కారు కూతలు కూస్తున్నాడని దుయ్యబట్టారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన విశ్వరూపం ఏంటో చూస్తారని, రేవంత్ రెడ్డికి,మంత్రులకు నిద్ర కూడా ఉండదన్నారు. రెండున్నర ఏళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. బీఆర్ఎస్ చేసిన మంచి పనులను గుర్తుచేసుకొని పంచాయతీ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పును ఇచ్చారని గుర్తు చేశారు. నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీని మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఇప్పుడు ఏ ఎన్నిక వచ్చిన బీఆర్ఎస్ పార్టీ దీటుగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,మాజీ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్,భోజ్య తండా సర్పంచ్ మాలోత్ మౌనిక సంతోష్,నాయకులు జై సింగ్ నాయక్, తూర్పాటి రవి,రాయిశెట్టి వెంకన్న,మాలోతు కోటిరాం, భీమా నాయక్ పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## ములుగు జిల్లా కలెక్టర్

**ములుగు, మన చౌరాస్తా** : ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతరకు ముందస్తు మొక్కలు చెల్లించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెలవు రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశమున్నందున క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలని, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్ పనులు, భారీ రాతి స్తంభాలపై బ్రాకెట్లు, సెంట్రల్ లైటింగ్ స్తంభాల ఏర్పాటు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వీరస్వామి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్, తహసీల్దార్ సురేష్ బాబు, గుత్తేదారులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**